# Launch of new consular service by Indian Missions/Posts abroad –Reissue of International Driving Permit

February 12, 2021

---

# విదేశాల్లో భారతీయ మిషన్స్/పోస్ట్స్ ద్వారా కొత్త దౌత్య సేవలు ఆరంభం – అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ తిరిగి జారీ

ఫిబ్రవరి 12, 2021

1. రవాణా మరియు హైవేల మంత్రిత్వ శాఖ (ఎంవోఆర్‌టీహెచ్) సహకారంతో 15.02.2021 నుంచి విదేశాల్లోని భారతీయ మిషన్స్/పోస్ట్స్ భారతీయ పౌరులకు అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ (ఐడీపీ)ను తిరిగి జారీ చేయడాన్ని ప్రారంభించనుంది. రోడ్డు ట్రాఫిక్‌పై జెనీవా ఒడంబడిక-1949 ను కుదుర్చుకున్న విదేశాల్లోని భారతీయ మిషన్స్/పోస్ట్స్ ఈ దౌత్య సేవలు అందించనుంది.

2. ఈ సేవను పొందడానికి, దరఖాస్తుదారుడు సంబంధిత భారతీయ మిషన్/పోస్ట్‌ను వ్యక్తిగతంగా కలిసి వర్గీకృత దౌత్య సేవల ఫారమ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అలాగే ఇందుకు అవసరమైన దౌత్య సేవా రుసుము మరియు తత్సంబధిత డాక్యుమెంట్లను ఇవ్వాల్సి ఉంటుంది. తనిఖీ తర్వాత రశీదును ఇస్తారు, www.parivahan.gov.in ద్వారా ఐడీపీని తిరిగి పొందడానికి దరఖాస్తు చేయడానికి దీన్ని ఉపయోగించవచ్చు. దరఖాస్తుదారుడు సంబంధిత డాక్యుమెంట్లను, విదేశాల్లోని భారతీయ మిషన్/పోస్ట్ జారీ చేసిన రశీదును అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది అలాగే వెబ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా ఐడీపీ రుసుమును చెల్లించాలి. పోర్టల్ ద్వారా దరఖాస్తును అందుకున్న తర్వాత, లైసెన్సింగ్ అథారిటీ

(ఎంవోఆర్‌టీహెచ్) డాక్యుమెంట్లను తనిఖీ చేసి, ఐడీపీని జారీ చేస్తుంది అలాగే దరఖాస్తుదారుని అడ్రస్‌కు నేరుగా దీన్ని కొరియర్ చేయడం జరుగుతుంది.

3. మరింత సమాచారం కోసం, దరఖాస్తుదారుడు www.parivahan.gov.in ను సందర్శించవచ్చు అలాగే విదేశాల్లోని సంబంధిత భారతీయ మిషన్/పోస్ట్‌ను సంప్రదించవచ్చు.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 12, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.